ప్రజాశక్తి
మంగళవారం 20 ఆగస్టు 2024 8 పేజీలు




ఎన్‌టిఆర్ కృష్ణా



ఇఎస్ఐ ఆస్పత్రిని పరిశీలిస్తున్న మంత్రి సుభాష్, చిత్రంలో విజయవాడ ఎంఎల్ఎ గద్దె, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.జ్యోతి, ఆర్ఎంఒ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి

ఇఎస్ఐ ఆస్పత్రులకు పూర్వ వైభవం తెస్తాం

- రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు శాఖా మంత్రి వాసం శేట్టి సుభాష్
- 300 పడకలకు గుణదల ఆస్పత్రి విస్తరణ

వార్త మెయిన్‌లో

రైతుల భూముల కబ్జా

రూ.15 కోట్ల భూమికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన మాఫియా ● రెవెన్యూ రికార్డుల్లో మార్పులు ● కేసరపల్లిలో వెలుగుచేసిన ఘటన ● న్యాయం కోసం కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి - గన్నవరం

భూమి ఖాళీగా కనిపిస్తే చాలు దానిపై కన్నేయడం, నకిలీ డాక్యుమెంట్లు సష్టించడం, వాటిని రిజిస్ట్రేషన్ చేయడం, వాటి ఆధారంగా రెవెన్యూ రికార్డులు మార్చేయడం, అందుకు ప్రతిఫలంగా రెవెన్యూ అధికారులకు లక్షలు ముట్టజెప్పడం, ఆ తర్వాత ఆ భూమిలో పాగవేసి మరొకరికి విక్రయించి సొమ్ము చేసుకోవడం భూ మాఫియాకు సర్వసాధారణమైపోయింది. లక్షల్లో కాదు కోట్లలో ఈ వ్యవహారం నడపడం కోసం రాజకీయ పలుకుబడి కలిగిన వారిని వాటాదారులుగా చేర్చుకోవడం షరామామూలుగా మారిపోయింది. ఇలాంటి ఘటనలు ఇటీవల కాలంలో రాజధాని ప్రాతం, విశాఖపట్నం ప్రాంతాల్లో వెలుగుచూస్తున్నాయి. తాజాగా ఇలాంటిదే కష్ణాజిల్లా గన్నవరం ప్రాంతంలో వెలుగుచూసింది. జాతీయ రహదారికి పక్కనే గన్నవరం మండలం కేసరపల్లి రెవెన్యూ పరిధిలోని పాటి గోతుల్లో ఉన్న 2.30 ఎకరాల్లో 1.50 ఎకరాలు స్వాహా చేసేందుకు భూ మాఫియా తెగబడింది. సర్వే నెంబర్లు 3-2-4, 3-2-81ఎ, 3-2-బి1బి, 3-2-82లో 2.30 ఎకరాల భూమి ఉంది. దీనిలో రూ.15 కోట్ల విలువైన పాత గన్నవరంలోని 16 మంది రైతులకు చెందిన 1.50 ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. వీరికి 1936 నుంచి భూ రికార్డు ఉంది. పెద్దలు చనిపోయిన తర్వాత పిల్లలు పొజిషన్లో భూమి ఉంది. వీరిలో కొంతమంది ఇతర దేశాల్లో స్థిరపడ్డారు. కొందరు గన్నవరం, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో ఉన్నారు. అయితే నూజివీడుకు

ఆక్రమణకు గురైన భూమి




చెందిన ఒక వ్యక్తి, హనుమాన్ జంక్షన్‌కు చెందిన ఓ వ్యాపారి, గన్నవరానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తుల కన్ను ఈ భూమిపై పడింది. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ ఏడాది మేలో రిజిస్ట్రేషన్ చేశారు. ఆ తర్వాత గన్నవరంలో రెవెన్యూ అధికారులను ప్రలోభాలకు గురిచేసి అడంగల్లో పేర్లు మార్చేశారు. ఓ రెవెన్యూ అధికారి రూ.18 లక్షలు తీసుకొని రెవెన్యూ రికార్డులను ట్యాంపరింగ్ చేసినట్లు తెలిసింది. అనంతరం సదరు వ్యక్తులు గన్నవరం పాటి గోతుల్లోని భూమిలోకి వచ్చి ముళ్లకంచెలు తొలగించి సర్వేరాళ్లు వేయడానికి ప్రయత్నించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో టికెట్ రాని అధికార పార్టీకి చెందిన (మిగతా 2లో)

పిడుగుపడి ఇద్దరు మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం, వీరులపాడు : ఎన్‌టిఆర్ జిల్లాలో సోమవారం వేర్వేరు చోట్ల పిడుగుపాటుకు గురై ఇద్దరు యువకులు మరణించారు. గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి చెందిన బొలగాని వెంకటేశ్వరరావు (25) దుక్కి దున్నేందుకు సమీప పొలాలకు వెళ్లాడు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఒక్కసారిగా పిడుగుపడంతో అక్కడికక్కడే మరణించాడు. అలాగే వీరులపాడు మండలం



దొడ్డదేవరపాడు గ్రామానికి చెందిన చింతిం రాల జీవరత్నం (17) పిడుగుపాటు కు మరణించాడు.





మైలవరం ప్రభుత్వాస్పత్రిలో క్షతగాత్రులు వాసు బాబు, బాణావతి శంకర్.

మినరల్ వాటర్ ప్లాంట్ లీజుపై రెండు గ్రూపుల మధ్య ఘర్షణ

వార్త మెయిన్‌లో



విఎంసి వద్ద ధర్నా చేస్తున్న చిరువ్యాపారులు

చిరు వ్యాపారులపై వేధింపులు ఆపండి

విఎంసి వద్ద ధర్నాలో నేతల డిమాండ్

మద్దతు పలికిన సిపిఎం నాయకులు బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : సుప్రీంకోర్టు తీర్పు, ప్రభుత్వాల ఉత్తర్వులకు అనుగుణంగా చిరు వ్యాపారులకు రక్షణ కల్పించాలని, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ విజయవాడ హాకర్స్ అండ్ తోపుడుబండ్ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన సోమవారం విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. చిరు వ్యాపారులపై వేధింపులు ఆపాలని, వారికి సబ్సిడీ రుణాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నగర పాలక సంస్థ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. చిరువ్యాపారుల ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మద్దతు పలికారు. ఈ సందర్భంగా బాబూరావు, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు మాట్లాడుతూ జాతీయ బ్యాంకులు లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగనామం పెట్టిన కార్పొరేట్లకు రుణాలు ఇస్తున్నాయని, కానీ చిరు వ్యాపారులకు మొండిచేయి చూపుతున్నాయన్నారు. స్వానిధి, ముద్ర తదితర పథకాలు అందరికీ అందటం లేదన్నారు. వీధి వ్యాపారుల నుండి రూ.200 చొప్పున వసూలు చేస్తున్నా వారికి గుర్తింపు కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేయటం తగదన్నారు. చట్ట ప్రకారం ప్రతి రెండు నెలలకు టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం జరిపి వీధి వ్యాపారులు, అసోసియేషన్లను (మిగతా 2లో)

వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు

డిఎం అండ్ హెచ్‌వో గీతాబాయి

ప్రజాశక్తి కథనంపై స్పందన

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

జిల్లాలో వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.గీతాబాయి తెలిపారు. 'మంచం పట్టిన పల్లెలు' శీర్షికతో సోమవారం ప్రజాశక్తిలో వచ్చిన కథనంపై ఆమె వివరణ ఇచ్చారు. గన్నవరం మండలం పెదఅవుటపల్లి, ముస్తాబాద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రతి గ్రామానికి 15 రోజులకొకసారి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టులో భాగంగా 104 అంబులెన్స్ పంపుతున్నామని తెలిపారు. వైద్యాధికారి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, క్షేత్ర స్థాయి ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు (మిగతా 2లో)

కిడ్నీ వ్యాధి సమస్యలపై 24న ధర్నాను విజయవంతం చేయండి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ

ఈనెల 24న కిడ్నీ వ్యాధి సమస్య పరిష్కారానికి ఎ.కొండూరు తహాశీల్దారు కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని ఎ.కొండూరు, గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట మండలాల్లో కిడ్నీ వ్యాధి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. 2017 నుండి సిపిఎం, ప్రజాసంఘాలు వివిధ రూపాల్లో నిరంతర పోరాటాలు చేపట్టాయని, దీంతో ప్రభుత్వాలు కొన్ని ఉపశమన చర్యలు తప్ప పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కిడ్నీ వ్యాధి బాధితులు పిట్టల్లా రాలిపోతున్నా పట్టించుకునే నాధుడు లేడని పేర్కొన్నారు. ఇప్పటికి వ్యాధి బారినపడి 300 మందికిపైగా చనిపోయారని తెలిపారు. వైద్యం కోసం ఉన్న కొద్దిపాటి భూములు, ఇళ్లు అమ్ముకొని బాధితులు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎ.కొండూరు ప్రాంతంలో కిడ్నీ హాస్పిటల్ నిర్మించాలని, శుద్ధి చేసిన కష్ణా జలాలను కుళాయిల ద్వారా ఇంటింటికీ అందించాలని, ఈలోపు ట్యాంకుల ద్వారా ప్రతి రోజు కష్ణా నీటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. క్రియాటిన్ 2 పాయింట్లు దాటిన వారందరికీ నెలకు రు.5 వేలు పెన్షన్ ఇవ్వాలని, డయాలసిస్ పెషేంట్లకు ఇస్తున్న పెన్షన్ రూ.15 వేలకు పెంచాలని, బాధితులకు మెరుగైన అన్ని రకాల మందులు ఇవ్వాలని, కొత్తగా డయాలసిస్ చేయించుకుంటున్న వారికీ పెన్షన్ వెంటనే ఇవ్వాలని కోరారు. కిడ్నీ వ్యాధితో మరణించిన కుటుంబాలకు ఎకరం భూమి, మట్టి ఖర్చులకు రూ.25 వేలు, వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం ఇవ్వాలని, విష జ్వరాల నుండి ప్రజలను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నూతన పారిశ్రామిక విధానంపై కసరత్తు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : నూతన పారిశ్రామిక విధానం (2024-29) రూపకల్పనకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. ఈ నేపథ్యంలో పరిశ్రమల శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా వివిధ పారిశ్రామిక అసోసియేషన్ల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించేందుకు ఆమె సోమవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పారిశ్రామిక వర్గాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పారిశ్రామిక విధానం (2015-20), పారిశ్రామిక విధానం (2023-27), పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, ఎంఎస్ఎంఈలు, పారిశ్రామిక అనుమతులు, భూ కేటాయింపులు, సిక్ యూనిట్లకు మద్దతు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పన, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ తదితరాలపై చర్చించారు. స్థానిక పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, కళాశాలలతో పారిశ్రామిక యూనిట్ల అనుసంధానం, కొత్త సాంకేతికతలు, పరిశ్రమల కార్యకలాపాలకు అవసరమయ్యే ముడి సరుకు సక్రమ సరఫరా, పారిశ్రామిక క్లస్టర్లు-వసతులు, పారిశ్రామిక ఉత్పత్తుల మార్కెటింగ్, గవర్నమెంట్ ఈ-మార్కెట్ ప్లేస్ (జీఈఎం), ఈ-ప్రొక్యూర్‌మెంట్ తదితర అంశాలు కూడా చర్చకు వచ్చాయి. ఈసమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎ.సుధాకర్ పాల్గొన్నారు.

సిపి కార్యాలయంలో 60 ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో 60 ఫిర్యాదులను స్వీకరించారు. డిసిపి (అడ్మిన్) ఎం.కష్ణమూర్తి బాధితుల నుండి వీటిని స్వీకరించి భాదితులతో మాట్లాడారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు.

రూరల్ డిసిపి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా రూరల్ డిసిపి కె.ఎం.మహేశ్వర రాజు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

ట్రాఫిక్ నిబంధనలపై వినూత్న కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ : ఆర్‌టిఎ జంక్షన్ వద్ద ట్రాఫ్ఫిక్ నియమ నిబంధలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలపై సోమవారం పోలీసులు అవగాహనా కార్యక్రమం చేపట్టారు. పోలీస్ అధికారులు, ఎన్‌జిఒల ఆధ్వర్యాన రక్షాబంధన్ సందర్భంగా వాహన చట్టాలను గౌరవించిన వాహనదారులను అభినందిస్తూ నలందా కళాశాల ఎన్‌సిసి విద్యార్థినులతో రక్షాబంధన్ కట్టించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి కె.చక్రవర్తి, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి డి.ప్రసాద్ పాల్గొన్నారు.

విఎంసిలో 18 ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం ఆదేశించారు. ప్రజ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం జరిగింది. ఆయా సమస్యలపై అధికారులకు 18 అర్జీలు వచ్చాయి. అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి 9 ఫిర్యాదులు అందాయి.

మొదటిపేజీ తరువాయి

రైతుల భూమి కబ్జా

ఓ మాజీ ఎంఎల్‌ఎ అండతో ఈ భూ మాఫియా వ్యవహారం నడుపుతున్నట్లు తెలిసింది. వాస్తవ యజమానులు రంగంలోకి ప్రశ్నిస్తే... 'ఈ భూమి మాది.. మేం కొనుగోలు చేశాం... మీకేం సంబంధం లేదు' అంటూ అడ్డం తిరిగారు. 'పంచాయితీ పెట్టండి, ఎవరేంటో తేల్చుకుందాం' అని భూ మాఫియా బెదిరిస్తున్నట్లు తెలిసింది. దీంతో భూ యజమానులు తమ బంధువులతో కలిసి వచ్చి సర్వేరాళ్లను పీకేశారు. అంతేగాక తమ భూముల కబ్జాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత రైతులు కృష్ణాజిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

భూ మాఫియా కథ ఇలా నడిపింది

కష్ణాజిల్లా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌కు చెందిన పెదపూడి శ్రీహరి కేసరపల్లి రెవెన్యూ పరిధిలోని రైతులకు చెందిన 1.20 ఎకరాలు (ఖాతా నం:2457) తన తాత ముత్తాతల నుంచి వచ్చిన ఆస్తిగా చూపి హనుమాన్ జంక్షన్‌కే చెందిన జలపర్తి వెంకటేశ్వరరావుకు 60 సెంట్లు (సర్వే .నెం: 3-2-బి1ఎ, ఖాతా నెం:5419), నూజివీడుకు చెందిన చెన్ను శ్రీనివాసరావుకు 60 సెంట్లు (సర్వే నెం:3-2-బి1బి, ఖతా నెం.5427) విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ చేశారు. అలాగే వెలిగండ్ల అనీల్ కుమార్ తన తమ్ముడైన సునీల్‌కు మరో 30 సెంట్లు (3-2 బిబి2, ఖాతా నెంబర్ 5433) తమ పూర్వికుల హక్కుగా చూపి రిజిస్ట్రేషన్ చేశాడు. వీటిని నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేయించి పర్మినెంట్ డాక్యుమెంట్లు వచ్చేలా చేశారు. వీటి ఆధారంగానే రెవెన్యూ అడంగల్‌లో వారి పేర్లు నమోదు చేయించారు. అప్పటి తహాశీల్దారు, ఆర్‌ఐ, కేసరపల్లి విఆర్‌ఒల పాత్ర ఈ వ్యవహారంలో ఉందని చెబుతున్నారు.

వాస్తవ యజమానులు

వాస్తవ భూ యజమానులుగా మాగంటి శ్రీనివాస్ (57 సెంట్లు), మాగంటి ఝాన్సీ (53 సెంట్లు), గూడవల్లి కోటేశ్వరరావు (4 సెంట్లు), కొడాలి వెంకటేశ్వరరావు (చంద్రయ్య) (16 సెంట్లు), కొడాలి వెంకటేశ్వరరావు (రామ కోటయ్య) (8 సెంట్లు), ఖమ్మంపాటి పద్మావతి (14 సెంట్లు), ఖమ్మంపాటి జయప్రద (7 సెంట్లు), అడుసుమిల్లి వెంకటరత్నం (7 సెంట్లు), గూడవల్లి మల్లికార్జున వరప్రసాద్ (5 సెంట్లు), గారపాటి రామ కోటేశ్వరరావు (3 సెంట్లు), గారపాటి వెంకట నాగేశ్వరరావు (3 సెంట్లు), గారపాటి వెంకట సుబ్బారావు (3 సెంట్లు), గారపాటి వెంకట సుబ్బారావు (సురేష్) (3 సెంట్లు), నర్రా దేవిశ్రీ (ఆరాధ్య) (9 సెంట్లు), దుగ్గిరాల మధుసూధనరావు (15 సెంట్లు), అన్నే రామ్ ప్రసాద్, సత్యనారాయణ చౌదరి కలిపి (14 సెంట్లు) ఉన్నారు. మరో వ్యవహారంలో నర్రా సతీష్ కుటుంబానికి చెందిన 2.30 ఎకరాల రికార్డులు కూడా తారుమారైనట్లు తెలిసింది. రెవెన్యూ రికార్డుల్లో కబ్జాదారుల పేర్లు ఎక్కినట్లు తెలిసింది.

కలెక్టర్ చర్యలు తీసుకోవాలి : బాధిత రైతు మాగంటి శ్రీనివాసరావు

గన్నవరం శివారు కేసరపల్లి రెవెన్యూ పరిధిలోని పాటి గోతుల్లో కబ్జాకు గురైన భూమిలో తమ కుటుంబానికి చెందినది 1.10 ఎకరాల భూమి ఉంది. దీనిని కబ్జా చేసి రెవెన్యూ రికార్డులు తారుమారు చేశారు. మా భూమి సర్వే నెంబర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కలెక్టర్‌ను కోరాం. కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. సిఎం చంద్రబాబును కూడా కలిసి ఫిర్యాదు చేస్తాం.

వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు

ప్రతి ఇంటినీ సందర్శించి గర్భవతులు, జ్వరపీడితులు, దీర్ఘకాలిక వ్యాధితో మంచంలో ఉన్నవారికి వారి గ్రామంలోనే సరైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. జ్వరాల నియంత్ర చర్యల్లో భాగంగా ఫీవర్ సర్వే నిర్వహించి వ్యాధి పీడితులకు ఇంటి వద్దే చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. వీరపనేనిగూడెం, తెంపల్లి, కేసరపల్లి, అల్లాపురం, బుద్ధవరం, కొత్తగూడెం, చనుపల్లెవారిగూడెం, జక్కులనెక్కలం, అర్జాపురం గ్రామాలకు సంబంధించిన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్లు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ నిర్ధారణ పరీక్ష కిట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యాధి పీడితులు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

చిరువ్యాపారులపై వేధింపులు ఆపండి

భాగస్వాములు చేసి సమస్యలు పరిష్కరించాలని గుర్తుచేశారు. వీధి వ్యాపారులు గౌరవంగా జీవించే అవకాశం కల్పించాలని, అధికార పార్టీ నేతలు, అధికార యంత్రాం గం దయా దాక్షిణ్యాలపై ఆధార పడే పరిస్థితి లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, యూనియన్ నేతలు మురళి, వెంకటేశ్వర రావు (భూలోకం), హేమంత్, సుబ్బారావు, లక్ష్మణ, ఎం.బాబూరావు, వెంకటరమణ, బాజి, రాము, సూరమ్మ పాల్గొన్నారు.

చోరీ కేసులో దొంగ అరెస్టు

• సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం దావాజీ గూడెంలో జరిగిన చోరీ కేసును పోలీసులు చేధించినట్లు డిఎస్‌పి చలసాని శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం గన్నవరం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దావాజీగూడెం శివాలయం వెనుక నివాసం ఉంటున్న చావలి మురళీకష్ణ ఇంటిలో జరిగిన దొంగతనంలో రూ.1.50 లక్షల విలువైన బంగారం , వెండి, నగదు చోరీకి గురైనట్లు చెప్పారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. గన్నవరం పోలీస్ స్టేషన్ సిఐ బి.వి. శివ ప్రసాద్, ఎస్సై శివ ప్రసాద్ బందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ముద్దాయిని గుర్తించి, అతని కదలికలపై నిఘా



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

ఉంచామన్నారు. గన్నవరం ఎస్సైకి వచ్చిన సమాచారంతో ఉప్పులూరు నుండి గన్నవరం వచ్చు మార్గంలో ఏలూరు వంతెన సమీపంలో మధ్యవర్తుల సమక్షంలో దొంగ అయినా ముద్దాని జగదీష్ సుజుకి యాక్సెస్ స్కూటీ పై వస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతనిది గుడివాడ అని, పాత నేరస్తుడు అని విచారణలో తేలిందన్నారు. సదరు ముద్దాయి వద్ద నుండి గన్నవరం-1, ఉంగుటూరు-2, పామర్రు-1, కంకిపాడు-1 (మొత్తం ఐదు కేసులు) పోలీస్ స్టేషన్లో నమోదైన దొంగతనం కేసులలో వున్న బంగారం 96 గ్రాములు, వెండి 1070 గ్రాములు లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ ముద్దాయి చిన్నతనం నుంచి దొంగతనాలు అలవాటు పడి వాటిని అలాగే కొనసాగిస్తూ ఇప్పటికే సుమారుగా 25 కేసులలో ముద్దాయిగా ఉన్నట్లు తెలిసిందన్నారు. ముద్దాయిని మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.

వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తే చర్యలు

ఎవరైనా సోషల్ మీడియా ద్వారా ఇతరుల వ్యక్తిగత స్వేచ్ఛకి భంగం కలిగే విధంగా పోస్టుగాని, మెసేజ్‌గానీ, ఫొటోలు గాని, వీడియోలు గాని పెట్టినా, వాటిని వేరొకరికి ఫార్వర్డ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి హెచ్చరించారు. ఈ మేరకు కృష్ణాజిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గంగాధర్ ఆదేశాలు ఇచ్చారన్నారు. అందువల్ల సోషల్ మీడియా లో వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు.

కాల్వలో పడి వ్యక్తి మృతి



మృతుడు షేక్ నాగూర్ బాషా

ప్రజాశక్తి-కంకిపాడు : ప్రమాదవ శాత్తూ కాలుజారి కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పెన మలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెనమలూరు మండలం పెదపులిపాక గ్రామానికి చెందిన షేక్ నాగూర్ బాషా (43) ఈనెల 18వ తేదీన పెదపూలిపాక రేవు వద్ద ప్రమాదవశాత్తూ కాలువలో పడి మృతిచెందాడు. నాగూరు బాషా కనబడడం లేదని మృతుడి మేనల్లుడు బాజనీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పెనమలూరు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా 19వ తేదీన వల్లూరుపాలెం కాలువలో మృతదేహాన్ని కనుగొన్నారు. మృతదేహానికి ఉయ్యూరులో ఆస్పత్రిలో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

క్రేన్ ఆపరేటర్ నిర్లక్ష్యంతో యువకుడు మృతి

ప్రజాశక్తి-కంకిపాడు : క్రేన్ ఆపరేషర్ నిర్లక్ష్యంతో ఓ యువ కుడు మృతిచెందిన సంఘటన తాడిగడప మునిసిపాలిటీ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ లబ్బీపేట కు చెందిన షేక్ యాసిన్ అర్ఫాట్ (21) ఆటో నగర్‌కు చెందిన షేక్ జబ్బీర్ అనే క్రేన్ ఆపరేటర్ వద్ద సంవత్సరం నుండి హెల్పర్‌గా పని చేస్తు న్నాడు. ఈనెల 18వ తేదీన మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని సనత్‌నగర్ మదీనా మసీదు వెనుక పని చేస్తుండగా క్రేన్ ఆపరేటర్ జబ్బీర్ క్రేన్‌ను రివర్స్ చేస్తుండగా క్రేన్ టైరు యాసిన్‌పై ఎక్కడం వలన అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయమై మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి, వన్‌టౌన్ : పాత బస్తీ కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఈనెల 18వ తేదీ అర్ధరాత్రి జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను నగర పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ హత్య కేసును కేవలం ఐదు గంటల్లోనే నిందితులను అరెస్టు చేసిన నగర పోలీసులు పలువురు నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెస్ట్ జోన్ డిసిపి టి. హరికృష్ణ మాట్లాడుతూ చిట్టినగర్ ప్రాంతానికి చెందిన కళ్యాణ్ సాయి (24) మద్యానికి బానిసై గత కొంతకాలంగా కనపడిన ప్రతి ఒక్కరితోనూ డబ్బులు అడుగుతూ గొడవ పడుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం కాళేశ్వరరావు మార్కెట్ వద్దనున్న రెస్టారెంట్‌కి మద్యం సేవించేందుకు కళ్యాణ్ వెళ్లాడు. ఆ సమయంలో అక్కడ మద్యం సేవిస్తున్న క్యాటరింగ్ పనులు చేసుకునే కూలీలు అయిన మార్కాపురానికి చెందిన నారా నారాయణ , ప్రకాశం జిల్లా గంపెడ గ్రామానికి చెందిన పిట్టా కామయ్య, గురజాలకు చెందిన కొండేటి నాగేశ్వరరావు లను మద్యం కొనుగోలు చేసేందుకు నగదు ఇవ్వాలని మృతుడు కళ్యాణ్ గొడవ పడినట్లు ఆయన వివరించారు. ఒకసారి ఇచ్చినప్పటికీ అదేపనిగా వెంటపడుతూ డబ్బులు అడగటంతో కోపోద్రిక్తులైన ఆ ముగ్గురు కూలీలు ఉదయం పనులకు వెళ్లేందుకు తమ వద్ద ఉంచుకున్న కత్తితో ఆదివారం రాత్రి కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో కత్తితో దాడి చేయటంతో కళ్యాణ్ మృతి చెందినట్లు వివరించారు. పోలీసులకు భయపడి ముగ్గురు పారిపోయే క్రమంలో రైల్వేస్టేషన్ వెస్ట్ బుకింగ్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. ముగ్గురు నిందితులను సోమవారం కోర్టుకు తరలించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్, పశ్చిమ ఇన్‌చార్జ్ ఏసిపి రాజారావు, వన్‌టౌన్ సిఐ జి.గురుప్రకాష్, భవానీపురం సీఐ కే.ఉమామహేశ్వరరావు, వన్‌టౌన్ ఎస్ఐ రమ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు. ఐదు గంటల్లోనే కేసు చేదించిన పోలీసులకు నగర సిపి అభినందనలు తెలిపారు.



మంత్రికి చెక్కు అందిస్తున్న దృశ్యం

బెరాకా మినిస్ట్రీస్ చేయూత ప్రశంసనీయం : మంత్రి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బెరాకా మినిస్ట్రీస్ అందిస్తున్న చేయూత ప్రశంసనీయం అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు.వివిద కళాశాలలు, పాఠశాలలలో విధ్యనభ్యసిస్తున్న 54 మంది విద్యార్థులకు , వైద్యం కొరకు ఇద్దరికి, స్వయం ఉపాధి కొరకు ఇద్దరికి ఆర్థిక వస్తు రూపేణ12,33,250 చెక్‌లను బెరకా మినిస్ట్రీస్ అధినేత బి ఎస్ కిరణ్ పాల్ మంత్రి రవీంద్ర చేతులు మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బెరాకా మినిస్ట్రీస్ కిరణ్ పాల్ చేస్తున్న సేవలు అవసరమని, ప్రభుత్వంతో కలసి మరింత సహకారాన్ని లబ్దిదారులకు అందించి వారికి మరింత అండగా ఉంటామన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు మన మచిలీపట్నం అభివృద్ధి కొరకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మాజీ శాసన సభ్యులు రావి వేంకటేశ్వర రావు, గొర్రెపాటి గోపీచంద్ , సంస్థ వైస్ ప్రెసిడెంట్ తిరుమాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మంత్రి పార్థసారధి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలోని తన సొంత గ్రామమైన కారకంపాడు గ్రామంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీముఖ లింగేశ్వరస్వామి వారి దేవాలయం శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, పామర్రు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లింగమనేని రామ లింగేశ్వరరావు, కొలుసు సుధాకర్, డొక్కు వెంకట్ , కారకంపాడు గ్రామస్తులు, కొలుసు సారథి యూత్ నాయకులు పాల్గొన్నారు.





మందులు పంచుతున్న ఆరోగ్య కార్యకర్తలు

ఇంటింటికీ మందులు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని అలాపురం గ్రామపంచాయతీలో సోమవారం ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి విషద్వరాలపై పరిశీలన చేశారు. జ్వరాలు ఉన్న ఇంట్లో మందులు పంపిణీ చేశారు. దోమలు లేకుండా చూసుకోవాలని, ఇంటి బయట మురుగు లేకుండా చూడాలని చెప్పారు. పిల్లలకు దోమతెరలు వినియోగించాలని, వేడి పదార్థాలు మాత్రమే భుజించాలని ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. గ్రామంలో జ్వరాలు ప్రభలుతున్నాయని పత్రికల్లో రావడంతో వైద్యాధికారులు స్పందించారు. ఆరోగ్య కార్యకర్తలను పంపించి ఇంటింటికి పరిశీలన చేయమని ఆదేశించారు. జ్వరాలు ఉన్న ఇంట్లో మందులు పంపిణీ చేయడంతో అందరూ సంతోషిస్తున్నారు. ఆరోగ్య కార్యకర్తలతో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గడువులోగా అర్జీలు పరిష్కరించాలి

• కృష్ణా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత గడువు దాటకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవి మచిలీపట్నం ఆర్డిఓ ఎం. వాణిలతో కలిసి నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. తొలుత జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి పంపిన 46 అర్జీలు ఇంకా పరిష్కారం కాక పెండింగ్లో ఉన్నాయని, వాటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలన్నారు. మీకోసం అర్జీల పరిష్కారం సంబంధించి జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. అర్జీదారులకు నేరుగా సరైన సమాధానం పంపాలని ఏదైనా వారు కోరిన పనులు చేయలేకపోతే అవి ఎందుకు చేయలేదో కారణాలు స్పష్టంగా తెలియజేస్తూ వివరించాలన్నారు. జిల్లాలో 16 అర్జీలు గడువు మీరి ఉన్నాయని వాటిని



అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్, అధికారులు

సంబంధిత శాఖలు వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.24 గంటల్లో పరిష్కరిం చాల్సిన 6 సమస్యలు ఉన్నాయని వాటిని సంబంధిత అధికారులు ప్రత్యేక దష్టి సారించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగేశ్వర్ నాయక్, జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, సర్వే భూ రికార్డుల ఏడి మనీషా త్రిపాఠి, ఏపీఎంఐపి పీడీ విజయలక్ష్మి, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్, డీఎస్ఓ పార్వతి మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయంలో 20 ఫిర్యాదులు స్వీకరణ

సామాన్య ప్రజలు వారి దైనందన జీవితంలో ఎదుర్కొనే సమస్యలను పోలీసు వారి దృష్టికి తీసుకువస్తే చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి పరిష్కారం అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' లో జిల్లా నలుమూల నుండి వివిధ రకాల సమస్యలతో జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు స్వీకరించి వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి, సమస్యపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. 20 ఫిర్యాదులు అందాయని ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎస్‌విడి ప్రసాద్, బందరు డిఎస్‌పి అబ్దుల్ సుభాన్ లు పాల్గొన్నారు.



పోలీస్‌కార్యాలయంలో సమస్యలు వింటున్న ఎస్‌పి



దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి, వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా సహాయ కార్యనిర్వాహణాధికారి వారు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందజేశారు. అనంతరం మంత్రి కుటుంబసభ్యులతో కలిసి మహామండపం రెండో అంతస్తులో అన్నదానం హాలులో యాత్రికులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ అధికారులు దేవస్థానంలో ప్రతి రోజు జరిగే అన్నప్రసాదం కార్యక్రమం గురించి మంత్రికి వివరించారు.



భవిత్ స్పెషల్‌నీడ్ చైల్డ్ సెంటర్‌లో రక్షాబంధన్ వేడుకలు

ప్రజాశక్తి, భవానీపురం : స్థానిక భవానీపురం ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులోని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ నందు సోమవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ ప్రిన్సిపాల్ జె. సునీత మాట్లాడుతూ భవిత్ సెంటర్లో మానసికంగా, బలహీనంగా ఉన్న విద్యార్థులకు విద్యా బుద్ధులతోపాటు ప్రతి పండుగ, వేడుకలు నిర్వహిస్తూ వారి మానసిక ఉల్లాసానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా తోటి పిల్లలకు రాఖీలు కట్టారని, ఇది వారికి ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని అన్నారు.

గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా లోక కల్యాణార్థం ఆది దంపతుల గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నారు. ఆలయ ఇఒ కెఎస్ రామారావు గిరిప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నత్యములు తదితర సాంస్కతిక కార్యక్రమాల నడుమ తిరిగి ఆలయమునకు చేరుకున్నారు.

మృతుని కుటుంబానికి సానుభూతి

ప్రజాశక్తి - వత్సవాయి :

పోలంపల్లి మునేరులో గేదెల కాపరి ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, తమ్మినేని రాంబాబు, మండపూడి చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకొని మతదేహాన్ని బయటికి తీయడంలో సహాయం చేశారు. అనంతరం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి మృతదేహాన్ని తరలించగా పోస్టుమార్టం నిర్వహించారు. మృతునికి భార్య వెంకట్రావమ్మ, ఒక కూమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. నాయకులు బాధి తకుటుంబానికి సానుభూతి తెలిపారు.

బలవంతపు వసూళ్లపై ఫిర్యాదులు వస్తే కేసులు

హిజ్రాలకు టూటౌన్ సిఐ హెచ్చరిక

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరంలో హిజ్రాల ఆగడాలు ఆగకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని టూటౌన్ సిఐ ఎస్. కొండలరావు హిజ్రాలకు హెచ్చరికలు జారీ చేశారు. విజయవాడ పోలీసు కమిషనర్ ఆదేశాల ప్రకారం హిజ్రాలను సంస్కరించి సన్మార్గంలో నడపడానికి కొత్తపేట సిఐ ఎస్. కొండలరావు సోమవారం వారితో సమావేశం నిర్వహించారు. తన పరిధిలోని జక్కంపూడి కాలనీ అడ్డాగా చేసుకున్న కొందరు హిజ్రాల ముసుగులో మగాళ్ళే దందాలు చేస్తున్నారని సమాచారం అందుకున్న సిఐ సోమవారం సాయంత్రం కొత్తపేట పోలీసు స్టేషన్ హిజ్రాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సుమారు 50 మంది హిజ్రాలు హాజరయ్యారు. వీళ్లను ఉద్దేశించి సిఐ కొన్ని హెచ్చరికలు జారీ చేశారు. ఇళ్లల్లో శుభకార్యాలు జరిగే సమయంలో కొందరు దీవెనల పేరుతో వేలాది రూపాయలు డిమాండ్ చేయడం వారు అడిగినంత ఇవ్వకుంటే శుభకార్యాల్లో అశ్లీలంగా అడా, మగా తేడాలేకుండా సిగ్గుతో తలదించుకునేలా ప్రవర్తించడం ఇక చెల్లవని హెచ్చరించారు. వారిని వెళ్లొద్దనడంలేదని కానీ ఇచ్చినంత తెచ్చుకోవాలే గానీ బలవంతపు వసూళ్ల చేయొద్దని హెచ్చరించారు. బాధితులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్టవ్యతిరేకమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



హిజ్రాలకు అవగాహన కల్పిస్తున్న సిఐ

జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం అపార్ట్‌మెంట్లపై దృష్టి పెట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి - సింగ్‌నగర్ : రాజరాజేశ్వరి పేట జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం అపార్ట్ మెంట్‌లో విద్యుత్ ఘాతంతో 18 నెలల నిరుపేద గిరిజన బాలిక దుర్మరణం చెందిన కుటుంబాన్ని సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు నాయకులు టి.శ్రీనివాస్ సోమవారం పరామర్శించారు. అనంతరం అపార్ట్‌మెంట్ వాసులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరపాలక సంస్థ జోనల్ ఇన్‌ఛార్జ్ ప్రభుదాస్‌కు స్థానికులు తమ గోడు వినిపించారు. విద్యుత్తు పంపిణీ నిర్వహణ సక్రమంగా చేయాలని ప్రమాదాలు జరగకుండా విద్యుత్ మీటర్ల బోర్డుకు గార్డ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. మంచినీళ్ళు సక్రమంగా అందించాలని, ట్యాంకుల పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేయాలని కోరారు. యుజిడి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పర్యవేక్షణకు సిబ్బందిని నియమించాలని పారిశుధ్య సిబ్బంది రోజు పంపాలని తదితర సమస్యలు అధికార దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి బి.రమణారావు మాట్లాడుతూ పన్నులు వసూలు చేయటం మీద ఉన్న దృష్టి పనులు చేయటం మీద ఎందుకు ఉండట్లేదని నగరపాలక సంస్థ అధికారులను ప్రశ్నించారు. ముఖ్యంగా పేదలు నివసిస్తున్న ప్రాంతంలో కో కొల్లలుగా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సింది పోయి అశ్రద్ధ వహించడం తగదని అన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ధర్నా

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరులో మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టి కౌన్సిలింగ్‌ను బహిష్కరించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ 117 జీవోను రద్దు చేయాలని బదిలీల ప్రక్రియ ఉపాధ్యాయులను మండలస్థాయిలోనే సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒకటి నుండి 8వ తరగతి ఉన్న యూపీ పాఠశాలలో 98 కంటే తక్కువ ఉన్న విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఐదు పోస్టులు కేటాయించాలన్నారు. సింగల్ పోస్టు ఉన్న పాఠశాలకు విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా రెండో టీచర్ పోస్టులు కేటయించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులు యధావిధిగా కొనసాగించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి కె.కెనడి పాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ జిల్లా నాయకులు హరి ప్రసాదు, ఇతర సంఘ నాయకులు బి.సుబ్బారావు, ఎస్.సోహిల్ వి.లీలా ప్రసాదు ఎస్.నాగేశ్వర గుప్తా అజ్మీర్ శ్రీనివాసరావు, తదితరులు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఫ్యాక్స్ కంప్యూటరైజేషన్ ప్రక్రియలో ఇబ్బందులు తొలగించాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఫ్యాక్స్ కంప్యూటరైజేషన్ ప్రక్రియలో ఉద్యోగుల ఇబ్బందులను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార శాఖ మంత్రి అచ్చం నాయుడుకు ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్, ఆంధ్రప్రదేశ్ పిఎసిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌ల నాయకులు సోమవారం విజయవాడలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఫ్యాక్స్ కంప్యూటరైజేషన్ ప్రక్రియలో ఇబ్బందిగా ఉన్న సర్వర్ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, ఆధార్ తప్పనిసరి అనే నిబంధనపై మినహాయింపు ఇస్తామని, సహకార సంఘాల్లో యాక్టివ్ మెంబర్స్ ఆధార్ మాత్రమే అప్‌లోడ్ చేసేలా వెంటనే మార్గదర్శకాలు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇవ్వటమే కాకుండా వీటిని తక్షణమే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని శ్రీనాథ్ రెడ్డిని మంత్రి ఆదేశించినట్లు ఆంధ్రప్రదేశ్ పిఎసిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘు తెలిపారు. ఫ్యాక్స్ కంప్యూటరైజేషన్ ప్రక్రియలో జాయింట్ కలెక్టర్లు, జిల్లా స్థాయి సహకార అధికారులు రివ్యూల సమయంలో ఉద్యోగులపై అనుచితంగా మాట్లాడుతున్న అంశాన్ని కూడా చర్చించామని చెప్పారు. రివ్యూలు జరిగితే ఉద్యోగులు రివ్యూలను బహిష్కరిస్తామని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే ఫ్యాక్స్ కంప్యూటరైజేషన్ పనిలో పాల్గొంటామని స్పష్టంగా చెప్పినట్లు రఘు తెలిపారు.



అచ్చెన్నాయుడికి సమస్యను వివరిస్తున్న దృశ్యం

మల్టీ మోడల్ లెర్నింగ్‌తో మెరుగైన ఫలితాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మల్టీ మోడల్ లెర్నింగ్ తో మంచి ఫలితాలు వస్తాయని పేరెంట్స్ కమిటీ సభ్యులు కె.కుమార్ అన్నారు. నగరంలోని ఓ హెూటల్ నందు మల్టి మోడల్ లెర్నింగ్ పై అవగాహనా సదస్సు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్య యొక్క ప్రస్తుత స్థితిని విశ్లేషించే ది పల్స్ ఆఫ్ స్కూల్ లీడర్స్ సర్వే అనే సంస్థ ఒక అధ్యయనాన్ని తెలియచేసారని తెలిపారు. ఇందులో మోడల్ లెర్నింగ్ విధానం ద్వారా విద్యా విధానం గురుంచి వివరించారు.చాలా పాఠశాలలు ఈ విధానాన్ని అవలంబించడం వలన మంచి ఫలితాలు సాదిస్తున్నారని అన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కె.ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్స్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె.వి. కుమ్మరిపాలెం ఫీడర్ మరమ్మతుల కారణంగా ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల రకు రావి చెట్టు సెంటర్, కొట్టేటి కోటయ్య వీధి, మట్టా వారి వీధి, డిఎస్‌ఎం స్కూల్ సెంటర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో...



జనసేన ఆధ్వర్యంలో...

కొవ్వొత్తులతో నిరసన

ప్రజాశక్తి - నందిగామ : ట్రైనీ డాక్టర్‌పై పాశవిక అత్యాచార ఘటన దేశాన్ని కలిచి వేసిందని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కలకత్తాలో ట్రైని డాక్టర్, విద్యార్థినిపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ సోమవారం రాత్రి నందిగామ గాంధీ విగ్రహం వద్ద విద్యార్థులు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కొవ్వొత్తులతో నిసర తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ మాజీ నాయకులు కె.గోపాల్, ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ మహిళలకు, డాక్టర్స్‌కు పటిష్టమైన భద్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సాయి స్వరూప, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు షేక్ హసన్, షేక్ కాజు, అశోక్, నరసింహ, నాయకులు పాల్గొన్నారు. జనసేన నందిగామ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి ఆధ్వర్యంలో జస్టిస్ ఫర్ మౌమిత అంటూ జనసేన పార్టీ కార్యాలయం నుండి గాంధీ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నందిగామ సెంటర్ లో జస్టిస్ ఫర్ మౌమిత అంటూ నినాదాలు చేశారు.

అందుబాటులోకి కట్టలేరు రహదారి

ప్రజాశక్తి - గంపలగూడెం : కొన్ని రోజులుగా అవాంతరాలు ఏర్పడి ప్రయాణానికి అవకాశం లేకుండా పోయిన కట్టలేరు రహదారి అందుబాటులోకి వచ్చింది. నాయకులు యుద్ధ ప్రాతిపదికన అదనంగా తూరలు పెంచి, మరమ్మతులు చేపట్టారు. దీనితో సోమవారం మధ్యాహ్నానికి రహదారి అందుబాటులోకి వచ్చి అన్ని రకాల వాహనాలు ప్రయాణిస్తున్నాయి.



కేంద్ర బడ్జెట్లో బీమా రంగానికి అన్యాయం

● సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి జి. కిషోర్‌కుమార్




మాట్లాడుతున్న జి.కిషోర్‌కుమార్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల జీవనానికి ఏమాత్రం ఉపశమనం కలిగించేదిగా లేదని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి, జి. కిషోర్ కుమార్ పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నంలోని జీవితబీమా కార్యాలయంవద్ద "కేంద్ర బడ్జెట్" పై సెమినార్ జరిగింది. ఈ సెమినార్ లో ప్రధానవక్తగా పాల్గొన్న జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్ ను పార్లమెంట్లో ప్రవేశపెట్టిన సందర్భంగా చేసిన ప్రకటనలు వాస్తవ ప్రజల జీవనానికి ఏమాత్రం ఉపశమనం కలిగించేవిగా లేవని, ఊహా జనితమైన వద్ధిరేటు అంచనాలతోనూ, పొంతనలేని గణాంకాలతోనూ కూర్పు చేశారన్నారు. ఈ బడ్జెట్లో భీమారంగ వద్ధికి ఏ విధమైన పన్ను రాయితీ, ప్రోత్సాహకాలు ఇవ్వకపోగా పాలసీదారులకు భారంగా పరిణమించిన ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీని జీవిత బీమా, ఆరోగ్య బీమాలపై తగ్గించే ప్రతిపాదన చేయకపోవడం వలన ప్రజల పొదుపుపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాయపు పన్ను స్లాబులలో స్వల్పంగా మార్పులు చేసినప్పటికీ, ఇప్పటికే 30శాతం మేర ఆదాయపు పన్ను చెల్లిస్తున్న ఉద్యోగవర్గానికి ఉపశమనం కలిగించలేదని, నూతన పన్ను విధానంలో పొదుపుపై రాయితీని ఏమాత్రం పెంచకపోవడం ఉద్యోగవర్గాన్ని నిరుత్సాహ పరచడంతో పాటు, ప్రజలలో పొదుపు తత్వాన్ని నిర్వీర్యం చేసేదిగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.సుధాకర్, టి.చంద్రపాల్, ఎల్.రాజశేఖర్, వై.స్వామినాధ్, బి.మాధుర్, డి.వాసు తదితరులు పాల్గొన్నారు.

దోమలమందు పిచికారీ



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : డెంగ్యూ, మలేరియా విష జ్వరాలు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో మలాథిన్ ద్రావణాన్ని పిచికారి చేస్తున్నట్లు గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తెలిపారు. ఎంపీడీవో డి. కష్ణవేణి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ కాలనీ, నెహ్రూ నగర్, జేమ్స్ పేట, నీలకంఠ స్వరూపము, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లోని వీధులలో ద్రావణాన్ని పిచికారి చేయించారు.


వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం మాదలవారిగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు సోమవారం సచివాలయంలో వినతి పత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజ నేయులు, గ్రామ నాయకులు బెజవాడ తాతబ్బాయి, బుద్దాల సత్యం, సుబ్బయ్య, నందేటి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు. గ్రామంలో కొద్ది రోజులుగా దోమల వల్ల విష జ్వరాలు వ్యాపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మురుగు కాలవల్లో నీరు పారడం లేదని, దీంతో దోమలు ఉదతంగా వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. అందువల్ల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

యోగాసన పోటీల్లో 'విద్యాలయ' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-గుడివాడ : యోగాసనా జిల్లా ఛాంపియన్షిప్‌లో విద్యాలయ విద్యర్థిని గాయత్రీదేవి ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమని పాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ తెలిపారు. సోమవారం స్థానిక విద్యాలయ పాఠశాలలో గాయత్రీ దేవిని అభినందిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ ఈనెల 16వ విజయవాడ వివేకానంద సెంట్రీ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసిన పోటీల్లో లోయ గాయత్రీదేవి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిందన్నారు. మరో విద్యార్థిని ఈడే సాయిపూజశ్రీ ప్రోత్సాహక బహుమతి సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ డైరెక్టర్ బొప్పన శాంతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి : మంత్రి


లూయిస్ జాక్వెస్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మంత్రి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రతిరోజూ ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్న ఫోటోగ్రఫీలోని నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మచిలీపట్నం డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మచిలీపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని, జిల్లా పరిషత్ సెంటర్ సమీపంలో గల కెమెరా సష్టికర్త లూయిస్ జాక్వెస్ మండే డాగూరే కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అసోసియేషన్ ఆధ్వర్యంలో మణిపాల్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ కాలానుగుణంగా ఫోటోగ్రఫీలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, సాంకేతిక అభివద్ధితో ఫిల్మ్ నుండి డిజిటల్ కెమెరాలకు రూపాంతరం చెంది ఎంతో అభివద్ధిని సాధించింది అన్నారు. గత తరాన్ని నేటి తరానికి భవిష్యత్ తరానికి అందించడంలో ఫోటోగ్రాఫర్ పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈసందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు సత్యనారాయణ, నాగేశ్వరావులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి రామకృష్ణ, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, నాలుగో డివిజన్ కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి, జిల్లా స్పోర్ట్స్ అధికారి ఝాన్సీ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ పాల్గొన్నారు.

సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంకె అసోసియేట్స్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు, ఫోటో జర్నలిస్టు ఎస్ఎం పాష, వంశీ స్టుడియో అధినేత ఇద్రీస్‌ను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కేక్ కట్చేశారు. క్లబ్ జోనల్ చైర్పర్సన్ ఎండి ఇస్మాయిల్, క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ సాయి వెంకట్, కార్యదర్శి నెల్లి రాంబాబు, ట్రెజరర్ దినవహి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యూరులో కేక్‌కట్ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లు


ప్రశంసాపత్రాలో విద్యార్థినీవిద్యార్థులు


గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల విద్యార్థులు ఈ నెల 17న కెవిఎస్ఆర్ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విజయవాడలో నిర్వహించిన జాతీయ సదస్సులో పాల్గొని విజయం సాధించిన ట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సదస్సులో పాల్గొని ఈ-పోస్టర్ ప్రదర్శించి బి ఫార్మసీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జే.కాంక్ష మొదటి బహుమతిని, కే.తరుణ్ కుమార్ రెండవ స్థానాన్ని, ఎండి. కౌసర్ రబియా మూడో స్థానాన్ని గెలుచుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతోపాటు మెమెంటో బహుకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మణరావు తో పాటు అధ్యాపకులు డాక్టర్ ఎస్ కె. అమీనాబీ, డాక్టర్ పి రవిష, డాక్టర్ టి. ప్రశాంతి డాక్టర్ టి. బాలకష్ణ, బి.సత్యశ్రీ, టి. శ్రావణి, వి ఎల్ వినోద్ కుమార్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.


కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

వైద్యురాలి హత్యపై కొవ్వొత్తులతో నిరసన

ప్రజాశక్తి-కోడూరు : గత కొద్దిరోజుల క్రితం కలకత్తాలోని ఒక మెడికల్ కళాశాలలో ట్రైనీ వైద్యురాలి పై జరిగిన అత్యాచారం, హత్యఘటనను నిరసిస్తూ సోమవారం సాయంత్రం కోడూరు లోని శ్రీ కోట రాఘవయ్య, రవితేజ స్కూల్ ఆధ్వర్యంలో స్కూల్ వద్ద నుంచి కోడూరు ప్రధాన సెంటర్ వరకు ప్లకార్డులు, కొవ్వొత్తుల తో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోట రాఘవయ్య విద్యాసంస్థల గౌరవ సలహాదారులు కోట వెంకట సుబ్బారావు మాట్లాడుతూ నిర్భయ, దిశా చట్టాలు ఉన్నప్పటికీ మహిళల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, హత్యలు నివారించడానికి మన దేశంలో మరింత బలమైన చట్టాలు తక్షణమే తీసుకువచ్చి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ర్యాలీలో రవితేజ స్కూల్ డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్, ప్రిన్సిపల్ కొరివి అనిల్ కుమార్, జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ కాగితాల జగన్ పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విరాళం అందిస్తున్న దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం


ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదానం పథకానికి సోమ వారం గుంటూరు జిల్లా, తెనాలి మండలం, చినరావూరుకు చెందిన జిట్టా విజయలక్ష్మి 1,00,001 రూపాయలు ఆలయ అధికారులకు అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

పోలీసులకు రాఖీలు


పోలీసులకు రాఖీలు కడుతున్న దృశ్యం

ప్రజాశక్తి - నందిగామ : దేశంలో రాష్ట్రంలో మహిళలపై జరిగే దాడులను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నందిగామ లో అధికారులకు రాఖీలు కట్టారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్ జాహిద,ఐషా,రేష్మ నాయకులు వరలక్ష్మి,తులసి,ఇందు తదితరులు నందిగామ ఆర్డీవో రవీంద్ర రావు, నందిగామ తహశీల్దారు సురేష్ బాబు, పోలీసు అధికారులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ సిబ్బందికి ఎస్ఎఫ్ఐ విద్యార్థులు రాఖీ కట్టి కులమతాలకు అతీతంగా సోదరి భావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్,షేక్ హుసేన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేస్ట్ పేపర్లతో రాఖీ పూలు తయారీ



ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని చిన్న మోదుపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులచే వృథా పేపర్లతో రాఖీ పండుగ సందర్భంగా రాఖీ పూలు తయారు చేశారు. ఇన్‌ఛార్జి హెచ్ఎం మార్కపుడి జయశ్రీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన నైపుణ్యాన్ని బయటికి తీసినప్పుడే వారిని నైపుణ్యాన్ని గుర్తిస్తామన్నారు. విద్యార్థులను అభినందించారు.

బూత్ లెవెల్ అధికారులతో సమావేశం

ప్రజాశక్తి - వీరులపాడు : మండలం జుజ్జూరు కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ అధికారుల సమావేశంలో తహశీల్దార్ రాజా కిషోర్ మాట్లాడుతూ గ్రామాల్లో పోలింగ్ బూత్ పరిధిలో ఉన్న అధికారులు 18 సంవత్సరాలు పూర్తయిన వారందరినీ ఓటుకు వినియోగించుకోవాలని ఓటర్ లిస్టులో తప్పులు ఉంటే సరిచేయాలని గ్రామాల్లో స్థానికంగా ఓటర్లు ఇతర గ్రామాల్లో ఉంటే వాటిని గుర్తించి ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి ఆంజనేయులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాబు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కలిసి పని చేద్దాం

ఎంఎల్ఎ వసంత

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కలిసి పని చేద్దామని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్‌కు విజ్ఞప్తి చేశారు. మైలవరం మండలం అనంతవరం గ్రామంలో రూ.4.25 లక్షలతో నిర్మించిన పాలకేంద్ర నూతన భవనాన్ని సోమవారం ఎంపి కేశినేని శివనాథ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. అమూల్ సంస్థను ఏపిలో ప్రవేశపెట్టి స్థానిక డైరీలను దెబ్బతీశారని ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలను గత ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బొందలపాటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


అనంతవరంలో జరిగిన కార్యక్రమంలో నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపి చిన్ని, ఎంఎల్ఎ వసంత, తదితరులు

ప్రొటోకాల్ పాటించలేదని ఫిర్యాదు

జగ్గయ్యపేట: పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతుండగా ఎంఎల్ఎ విజిట్ ప్రొటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సచివాలయాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కమిషనర్ మల్లేశ్వరరావుకు లిఖిత పూరకంగా ఫిర్యాదు చేశారు. 15వ తేదీన 31వ వార్డులోని తిరంగ పార్కు వద్ద 150 అడుగుల ఎత్తున జాతీయ పతాకావిష్కరణ వేడుకలు జరుగుతుండగా, ఇది ప్రభుత్వ కార్యక్రమమని తప్పనిసరిగా సిబ్బంది అంతా హాజరుకావాలని ఉన్న తాధికారులు ఆదేశాలు జారీచేసినా కొంతమంది సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం చేశారని చైర్మన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపల్ మంత్రినారాయణ, ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య, ప్రాంతీయ డైరెక్టర్ కమ్ అపిలేట్ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాజమహేంద్రవరం, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లకు కూడా ఫిర్యాదులు పంపినట్లు వివరించారు.

దళితుడు ఫిర్యాదుతో విచారణ

ప్రజాశక్తి - తిరువూరు : పెద్దవరం గ్రామంలోని చేపల చెరువు (సొసైటీ) విషయంలో అగ్రవర్ణానికి చెందిన 11 మంది తనపై దాడి చేశారని, చంపుతానని బెదిరించారని గ్రామంలోని దళిత పేటకు చెందిన పల్లికంటి డేవిడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి) మురళీ మోహన్ సోమవారం విచారణ చేపట్టారు. గ్రామానికెళ్లి డేవిడ్‌ను, సాక్షులను విడివిడిగా ఆయన విచారణ చేశారు. ఇటీవల చేపల సొసైటీ సహకార సంఘంలో సభ్యత్వం కోరుతూ గ్రామానికి చెందిన డేవిడ్ (యువరాజు) మరికొందరు దరఖాస్తు చేసుకోగా సభ్యత్వం ఇవ్వడానికి పాలకవర్గం నిరాకరించింది. తనను సొసైటీ బాధ్యులు గద్దె కృష్ణయ్య, తాళ్లూరి వెంకటేశ్వరరావుపై బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎసిపి తెలిపారు. మత్స్యకారుల సహకార సంఘంలో సభ్యత్వం కోసం డేవిడ్



రాజు దరఖాస్తు చేయడంతో పాటు సభ్యత్వం కల్పించకపోతే కేసులు పెడతానని బెదిరించారని గద్దె కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదును కూడా స్వీకరించి కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

అమ్రిత సాయిలో ఇంజినీరింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో 2024లో ఇంజనీరింగ్ చేరిన విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులకు, తల్లితండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామ్మోహనరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ చేరిన విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే, మంచి ప్రణాళికతో పాటు లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని, దానికి అనుగుణంగా నిరంతరం కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తుకు అమ్రిత సాయి సరైన వేదిక అని, 2023-24 విద్యా సంవత్సరంలో 243 మంది ఉద్యోగాలు సాధిచటంతో పాటు 12 లక్షల అత్యధిక వార్షిక వేతనంతో సత్తా చాటారని తెలిపారు. ఈ సంవత్సరం నుండి కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రోగ్రాంను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శశిధర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ నాలుగు సంవత్సరాల కోర్స్ చాలా ముఖ్యమైనదని, మార్కులతో పాటు జ్ఞానం అభివృద్ధి చేసుకోవాలని, పాఠ్యాంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకుని ఇండస్ట్రీ



అవసరాలకు తగినట్లుగా సిద్ధం కావాలని సూచించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ చిరంజీవి మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లో అన్ని బ్రాంచులకు ప్రాముఖ్యత ఉందని, అమ్రిత సాయిలో అన్ని బ్రాంచుల విద్యార్థులకు సిఎస్ఇ సంబంధిత సబ్జెక్టులపై శిక్షణ ఇస్తున్నామని, తద్వారా సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు పొందొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, సైన్స్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డి.పవన్ కుమార్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు వాలంటీర్ల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - వీరులపాడు : సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 20న (నేడు) నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని జిల్లా వాలంటీర్ కన్వీనర్ షేక్ నాగుల్ మీరా తెలిపారు. వాలంటీర్లకు రాష్ట్ర అసోసియేషన్ ఏర్పాటు, సమస్యల పరిష్కారానికి, భవిష్యత్ కర్తవ్యాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. వాలంటీర్ల యూనియన్ సిఐటియు అనుబంధంగా ఏర్పడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటరీలు, సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కమిటీ జిల్లా స్థాయి కమిటీ, పట్టణస్థాయి కమిటీ, మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. విజయవాడలోని ఎంబివికెలో నిర్వహించనున్న సదస్సుకు వాలంటీర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి పాల్గొని భవిష్యత్ కార్యాలను చర్చిస్తారని తెలిపారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

జగ్గయ్యపేట: పట్టణంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేడుకలు సోమవారం ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో 185వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యూస్ లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. డాగురె కెమెరా తయారు చేసి ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఫొటోగ్రాఫర్ల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పలువురు గ్రాఫర్లు పాల్గొన్నారు.

లెమన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ వార్షికోత్సవం

జగ్గయ్యపేట: మండలంలోని మల్కాపురం గ్రామంలో ఆదివారం రాత్రి లేమన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ (ఎల్ఇఎఫ్) చర్చ్ 89వ వార్షికోత్సవం స్థానిక సంఘకాపరి టి.బాబూరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, పెద్దలు క్రైస్తవ పాటలు, నృత్యాలు, నాటికతో ఆహుతులను అలరించారు. అనంతరం ఖమ్మం పరిచర్యకులు బ్రదర్ దీవెన కుమార్ వాక్యోపదేశం చేశారు. అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి పాస్టర్లు శ్యాంసన్, ఏ రాజారావు, సంఘస్తులు, విశ్వాసులు పాల్గొన్నారు.

శ్రావణ పౌర్ణమి

పెనుగంచిప్రోలు : మండలంలోని ముండ్లపాడు గ్రామంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని శ్రావణ పౌర్ణమి సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : పద్మ భూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకుని నందిగామ నియోజకవర్గ అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో జన్మదిన వారోత్సవాల్లో భాగంగా సోమవారం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ అధ్యక్షులు పోలిశెట్టి వరుణ్, చిరంజీవి యువత సభ్యులు పాల్గొన్నారు.

సుబ్బారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - విసన్నపేట : మాజీ సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు కోలేటి సుబ్బారావు (52) కొద్ది కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ సోమవారం మృతిచెందారు. పది రోజుల నుండి విజయవాడ ఆస్పత్రిలో చికత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతదేహానికి తాతకుంట్ల గౌరవం పాలెంలో తీసుకురాగా సిపిఎం మండల కమిటీ నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ సుబ్బారావు సిపిఎంలో అనేక ప్రజా సమస్యలపై పోరాడారని ఆయన 20 సంవత్సరాలు ప్రజా ఉద్యమంలో పని చేశారని నాగరాజు అన్నారు. అనంతరం సుబ్బా రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం గద్దల రామకృష్ణ, గద్దల బాబు, గౌరంపాలెం శాఖ కార్యదర్శి కోలేటి రమేష్ సంజీవరావు పేరా బత్తుల రాము, కోలేటి రమేష్ పాల్గొన్నారు.



ఆర్ఎస్ ఎగ్జిబిషన్ పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ పురపాలక సంఘ పరిధిలో విజయవాడ రోడ్డులో ఏర్పాటు చేయబడిన ఆర్ఎస్ ఎగ్జిబిషన్ ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేయబడిన తినుబండారాల స్టాల్స్‌లో అమ్మకాలు నిర్వహిస్తున్న తినుబండారాల నాణ్యత ప్రమాణాలపై, అధిక రేట్లు వసూలు చేస్తున్న విషయమై పురపాలక సంఘ ప్రజారోగ్య సిబ్బంది సోమవారం పరిశీలించారు. ఎగ్జిబిషన్ లోపల అమ్మకాలు నిర్వహించుకున్న తినుబండారాల విషయమై నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను శానిటైజేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు మీరితే అనుమతులు రద్దు చేస్తామని తెలిపారు.

సిఐ వైవిఎల్ నాయుడికి సత్కారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ సిఐగా బాధ్యతలు స్వీకరించిన వైవిఎల్.నాయుడిని టిడిపి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ నాయకులు మనోతుల శ్రీరామ్, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, మైనార్టీ నాయకులు ఇమామ్ జానీ, షేక్ ఇస్మాయిల్, అచ్చి చిన్నబాబు, చలమాల కృష్ణ, షేక్ ఇమామ్, షేక్ అసిమ్ భాష తదితరులు పాల్గొన్నారు.



మెరుగైన పారిశ్రామిక విధానానికి సలహాలు అందించాలి

- కృష్ణాజిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ



మాట్లాడుతున్న గీతాంజలి శర్మ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో మెరుగైన పారిశ్రామిక విధానం ప్రభుత్వం అమలు చేయుటకు పారిశ్రామికవేత్తలు తమ సూచనలు సలహాలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. జిల్లా పరిశ్రమల, ఎగుమతుల ప్రోత్సాహక అభివృద్ధి కమిటీ ప్రత్యేక సమావేశం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్ మీకోసం మీటింగ్ హాల్లో జరిగింది. తొలుత సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానం 2024-29 ప్రకటించనున్నదని, ఇందుకోసం జిల్లాలో పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున ఈ సమావేశంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు తమ సూచనలు సలహాలు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేయాలని కోరారు. పారిశ్రామికవేత్తల సూచనలు సలహాలు వారి సమస్యలు ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ మల్లవల్లి పారిశ్రామిక వాడలో ఆహార, వ్యవసాయ, టెక్స్ టైల్ ఉత్పత్తులకు సంబంధించిన పారిశ్రామికవేత్తలు, మచిలీపట్నం ఇమిటేషన్ జ్యుయలరీ, ఆక్వా, ప్లాస్టిక్ పరిశ్రమల, ఎమ్మెస్ ఎం ఈ పరిశ్రమల సంఘాల ప్రతినిధులు పాల్గొని పారిశ్రామికంగా తమ ఎదుర్కొంటున్న సమస్యలు ఉత్తమ పారిశ్రామిక విధానం అమలుకు సూచనలు, సలహాలు తెలియజేశారు. ముఖ్యంగా ఏ పరిశ్రమ కైనా విద్యుత్తు చాలా ప్రాముఖ్యమైనదని, పరిశ్రమల మనుగడకు విద్యుత్తు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, విద్యుత్ టారిఫ్ ఎంతో కీలకమని, ప్రస్తుత విద్యుత్ టారిఫ్, ట్రూ అప్ చార్జీలు చాలా ఎక్కువగా ఉన్నందున తగ్గించవలసిన అవసరం ఉందని, జీఎస్టీ తగ్గింపు చేయాలని, గుజరాత్లో అమలులో ఉన్న విధానం పరిశ్రమలకు ఏకగవాక్ష అనుమతులు మంజూరు చేయాలని పారిశ్రామికవేత్తలు కోరారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్.వెంకట్రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జయవర్ధన్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రూ.220 కోట్లతో ఇంటింటికీ రక్షిత మంచినీరు : మంత్రి


సమస్యలు వింటున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులను వెచ్చిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం స్థానిక బందావన థియేటర్ పక్కన గల నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు 1,338 అర్జీలు స్వీకరించామని, వాటిలో 970 సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. పింఛన్లు, రోడ్లు, డ్రైనేజీలు, వంతెనల నిర్మాణాలు తదితర అంశాలకు సంబంధించిన దాదాపు 268 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, త్వరలో వాటిని కూడా పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.160 కోట్ల నిధులను తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గంలోని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, స్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణం నిమిత్తం రూ.30 కోట్ల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామన్నారు. అదేవిధంగా జల జీవన్ మిషన్ పథకం కింద రూ. 220 కోట్ల నిధులతో ఇంటింటికి నీటి కొళాయి అందిస్తామన్నారు. రూ. 105 కోట్లతో చిలకలపూడి రైల్వే ట్రాక్ నుంచి పెదపట్నం వరకు, అదేవిధంగా ఖాలేకాన్ పేట నుంచి శారదా నగర్ దిగువన ఉన్న గ్రామపంచాయతీలకు రూ.115 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని త్వరలోనే అందుకు సంబంధించిన పనులను చేపట్టి రక్షిత మంచినీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపిచంద్,మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ పాల్గొన్నారు.

చల్లపల్లి సిఐగా ఈశ్వరరావు



ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా పి. ఈశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం ఇంటెలిజెన్స్ సిఐగా పనిచేస్తున్న ఆయన చల్లపల్లి సిఐగా బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన సిఐ నాగ ప్రసాద్ గుడివాడకు బదిలీ అయ్యారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల బైపాస్ నందు సోమవారం రాత్రి. గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు సమాచారం అందుకున్న ఎస్సై హైమావతి, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మృతుని వివరాలు సేకరించారు. మతుడు గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన పామర్తి శ్రీని వాసరావుగా (42)గుర్తించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు

నడకుదుటికి ఘన నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మాజీ మంత్రి నడకుదుటి నరసింహారావు 74వ జయంతిని పురస్కరించుకొని బీసీ నాయకులు మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడ్డంరాజు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రిగా చేసిన సేవలు రాష్ట్ర ప్రజలు మరువరని అన్నారు. మత్స్యకారుల కుటుంబాల ఉపాధి, సంక్షేమం కొరకు నరసింహారావు పాటుపడ్డారని కొనియాడారు.

బాలాత్రిపురసుందరికి గాజులతో అలంకారం

ప్రజాశక్తి- మోపిదేవి : మోపిదేవి మండలంలోని టేకుపల్లి గ్రామంలో బాలా త్రిపుర సుందరి అమ్మవారిని అర్చక బృందం గాజులతో నైనమనోహరంగా అలం కరించింది. గ్రామస్తులు, పెళ్లి దుకొచ్చిన పిల్లలు దేవస్థానానికి వచ్చేసి ప్రత్యేక పూజలు జరిపారు

నేడు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి కన్వీనర్ సివియన్ భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందాలనుకొనే ప్రజలు ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని భాస్కరరావు కోరారు.

హోంగార్డుల సంక్షేమానికి కృషి : ఎస్పి


మాట్లాడుతున్న ఎస్పి గంగాధరరావు

ప్రజాశక్తి కలక్టరేట్(కృష్ణా) : హోంగార్డుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు స్పష్టం చేశారు. హోంగార్డ్స్ సమస్యల పరిష్కారానికి సోమవారం జిల్లా ఎస్పీ ప్రత్యేక దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డులందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. పోలీసు శాఖలో మంచి మెళకువలు, పనితనం ఉంటేనే గౌరవం పెరుగుతుందని దానికి హోదాతో పనిలేదని, మన హోదాలు వేరైనా మనందరి యూనిఫామ్ ఒకటేనని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క హోంగార్డు విధులలో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకొని ప్రజలకు మంచి సేవలు అందించాలని, విధులలో మంచి ప్రతిభ కనపర్చి పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా పని చేసిన ప్రతి ఒక్కరికీ నగదు రివార్డులు ఇస్తామని తెలిపారు. త్వరలో కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీలు చేస్తానని, జిల్లాలో పనిచేసే ప్రతి ఒక్క హోంగార్డు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సును కలిగి ఉండాలని అప్పుడే ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు మీ కుటుంబ సభ్యులకు ఆసరాగా 30 లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజ్ అవుతుందని తెలిపారు. హోం గార్డులు ఎవరైనా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు తన దష్టికి వస్తే ఎంక్వయిరీ చేసి వెంటనే సర్వీస్ నుంచి తొలగిస్తామన్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీ ఎస్విడి ప్రసాద్ , హోంగార్డ్స్ ఆర్ఐ కే రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో భోజన వసతిశాల ప్రారంభం


పిల్లలకు భోజనం వడ్డిస్తున్న ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ పాఠశాల విద్యార్ధుల కోసం భోజన శాల నిర్మాణంకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. సోమవారం గన్నవరం నియోజకవర్గం బుద్ధ వరం పంచాయితీ పరిధిలోని దావాజిగూడెంలో ముక్కామల జగదీశ్వరరావు జిల్లా పరిషత్ హైస్కూలులో దాత మాగంటి మురళీ దంపతుల సహకారంతో రూ.29 లక్షల వ్యయంతో నిర్మించిన భోజన వసతిశాలను యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఆయన స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ మనుషుల కన్నా డబ్బు ను ఎక్కువగా ప్రేమిస్తున్న నేటి సమాజం లో విద్యార్థుల భోజనశాల నిర్మాణానికి రూ.29 లక్షలు ఇచ్చి దాత మాగంటి మురళి తన దాతత్వాన్ని మరోసారి చాటుకున్నారని చెప్పారు . ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సేవా చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. బుద్ధవరం సర్పంచ్ బదుగు బాలమ్మ , డిఎస్పి మురళి , టిడిపి నాయకులు కారంపూడి సాంబశివరావు, గొంది నరేంద్ర, దొరబాబు, గొంది శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెన్షన్

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలంలో ఇద్దరు ఉపాధ్యా యులను సస్పెండ్ చేసినట్లు కోడూరు మండల ఎంఈఓ టివిఎం రామదాసు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి ఎంపియుపి పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు 1098కి కాల్ చేసి పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చేసిన ఫిర్యాదు మేరకు చైల్డ్‌లైన్, ఐసిడిఎస్ అధికారులు పిల్లల్ని విచారించి డిఈఓకు నివేదిక సమర్పించారు. నివేదిక ఆధారంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వి రామాంజనేయులు, టీ నాగరాజు లను డీఈవో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

సెప్టిక్ ట్యాంక్ సిబ్బందిపై రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి-గన్నవరం : ఇళ్ల వద్ద సేకరించిన మల వ్యర్థాలను పొలా లకు వెళ్లే పంట కాలవల్లో పోస్తున్న సెప్టిక్ ట్యాంక్ సిబ్బందిపై రైతులు ఆగ్రహించిన సంఘటన సోమవారం కేసరపల్లిలో జరిగింది. విజయవాడకు చెందిన సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఇళ్ల వద్ద నుంచి సేకరించిన మలం వ్యర్థాలను కేసరపల్లి నుంచి సావరగూడెం వెళ్లే రోడ్డులో వదులుకుంటూ వెళ్తున్నారు. మిగిలిన వ్యర్థం పంట కాలవలో వదిలేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని పసిగట్టిన రైతులు వారి తీరుపై మండిపడ్డారు. పిచ్చి పనులు చేస్తే పోలీసులకు అప్పగిస్తామని హెచ్చరించారు. సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ మలం వ్యర్థాలను రోడ్ల పక్కన,పొలాల వెంట పోసి వెళ్లిపోతున్నారు. తీవ్ర దుర్గంధం రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు గానీ, ఇతర అధికారులు గానీ వీరిపై చర్యలు తీసుకునే పరిస్థితి లేదు. సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఆగడాలను అరికట్టాలని కోరుతున్నారు.

ఎంఎల్ఎకు రాఖీ శుభాకాంక్షలు


రాఖీపౌర్ణమి సందర్భంగా పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కి రాఖీలు కడుతున్న బంటుమిల్లి మండలం సెయింట్ జోన్స్ పాఠశాల విద్యార్థులు
ప్రజాశక్తి-బంటుమిల్లి



50వ డివిజన్ సమసలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - విజయవాడ : 50వ డివిజన్‌లో పేరుకుపోయిన ప్రజాసమస్యలను, పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించి, వాటిని సత్వరమే పూర్తి చేయడానికి అధికారులను ఆదేశించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈ మేరకు ఆయన నగరపాలక సంస్థ కమాండ్‌కంట్రోల్ రూమ్‌లో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర కమిషనర్ ధ్యానచంద్రను కలిసి సత్యబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వన్‌టౌన్‌లోని 50 డివిజన్ గొల్లపాలెం గట్టు వాటర్ ట్యాంక్ రోడ్డు దగ్గర గురవయ్య ఇంటి వద్ద ఇటీవల వర్షాలకి కూలిపోయిన రిటైనింగ్ వాల్ నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరు చేసిన 50వ డివిజన్ మంచినీటి పైప్ లైన్లు పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. 50 డివిజన్ భూగర్భ డ్రైనేజీ పథకం పనులను పూర్తి చేసి యు జి డి పథకం ప్రజా వినియోగంలోకి వచ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురం లేబర్ కాలనీలో స్టేడియం నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరారు.

నూతన ఎస్ఐల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - చందర్లపాడు : జిల్లా సాధారణ బదిలీల్లో భాగంగా చందర్లపాడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా మోర్ల దుర్గా మహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మహిళా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తమను కలవచ్చని ఆయన తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతమైన జీవితం సాగించాలని ఘర్షణలకు, దొంగతనాలకు, తదితర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం ఎస్సైగా మోహన రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఇక్కడ పని చేస్తున్న గోవింద్ ఏలూరు రేంజ్ ఆఫీస్‌కు బదిలీ కాగా మోహనరావు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో మండలం శాంతి భద్రతలు కాపాడతామనీ, అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతున్నారు.



చందర్లపాడు ఎస్ఐ



రెడ్డిగూడెం ఎస్ఐ

ఆర్‌డిఒ కార్యాలయంలో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాల యంలో సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్ ద్వారా అర్జీలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 13 అర్జీలు వచ్చినట్లు ఆర్‌డిఒ తెలిపారు. నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ.రవీంద్రరావు అర్జీలను సంబంధిత అధికారులకు సకాలంలో పరిష్కారించాలని తెలిపారు. వాటిలో పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ –5, రెవెన్యూ డిపార్ట్మెంట్ – 7, మున్సిపల్ డిపార్టుమెంటు ఒకటి అర్జీలు వచ్చాయి.



ఆర్‌డిఒ రవీంద్ర రావుకు సమస్యలు వివరిస్తున్న దృశ్యం

జ్వరాల వాడ.. దళితవాడ..

కొనిజర్లలో వెలుగు చూసిన అపరిశుభ్రం - ఇంటింటా విషజ్వరాలు పట్టించుకోని పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

ప్రజాశక్తి - గంపలగూడెం : ఎన్నికలు వస్తే అది చేస్తాం, ఇది చేస్తాం అంటూ దళితులనే టార్గెట్ చేస్తారు. దళితులకు సమస్యలు వస్తే ఏం పర్వాలేదులే అంటూ దాటి పోతుంటారు. అందుకే... ఏ ఇల్లు చూసినా విష జ్వరాలతో ముక్కుతూ, మొలుగుతూ, పలకలేని స్థితిలో ఉంది. కొనిజర్ల గ్రామంలోని ఆ దళితవాడలో దాదాపు వెయ్యిమంది జనాభా ఉన్నారు. ప్రస్తుత తీవ్ర పరిస్థితుల్లో సైతం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కన్నెత్తి చూసిన పరిస్థితులు లేవని చెప్పకనే చెబుతున్నారు. నిత్యం అందుబాటులో ఉండి విష జ్వరాలపై ఆరా తీసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సిన క్రింది స్థాయివారు పత్తాలేరని ప్రజలు ఆరోపిస్తున్నారు. దళితవాడలో ఎక్కడ చూసినా సైడ్ డ్రెయిన్ లేక మురుగునీరు అనేకచోట్ల నిలయాలుగా మారాయి. దీనితో దోమలు బెడద పెరిగి ఇంటింటా విష జ్వరాలకు ప్రేరణతో గ్రామంలో విష జ్వరాల తీరు పేట్రేగిపోయింది. పబ్లిక్ ట్యాప్‌కు సంబంధించిన పైపు పూర్తిగా విరిగిపోయింది. దీని ద్వారా మురుగునీరు ప్రవహించి, ఆ ప్రాంతమంతా మొదటగా నాలుగు బకెట్ల నీళ్ల వరకు మురికి నీళ్లే వస్తున్నాయని చెబుతున్నారు. ఆ దళితవాడలో మంచినీరు తెచ్చుకోవాలంటే ఒకే ఒక కొట్టుడు బోరు ఉందని అంత దూరం పోలేని వృద్ధులు, వికలాంగులు పబ్లిక్ ట్యాపుల్లో వచ్చే నీటిని తాగుతున్నట్లు చెప్పారు. ఈ విషయమై పలుమార్లు స్థానికంగా ఉన్న పంచాయతీ కార్యదర్శికి తెలిపినప్పటికీ పెడచెవిన పెట్టినట్లు చెప్పారు. ఇప్పటికైనా దళిత వాడను అధికారులు సందర్శించి, సమస్యలు పరిష్కరించాలని కోరుచున్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వహించి, ప్రజలకు దోమల బెడద లేకుండా చేయాలన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ఆదేశాలను ఈ గ్రామంలో బేఖాతరు చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ సృజన ప్రత్యేక చర్యలు చేపట్టి వర్షపు నీటిని నిలవ ఉండకుండా చూడాలన్న ఆదేశాల మేరకు మండలంలో ఎక్కువ గ్రామ కార్యదర్శులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిన, ఆ గ్రామ కార్యదర్శికి మాత్రం చీమకుట్టినట్టు లేదు. అధికారికి మండల పంచాయతీ విస్తరణ అధికారి, ఎంపిడిఒలు ఆదేశాలిచ్చిన పట్టించుకోవడం లేదని చెప్పకనే చెబుతున్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు చేస్తాం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సురేష్

గ్రామంలో విష జ్వరాల పరిస్థితిలపై ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ వెంటనే ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి విష జ్వరాలను అరికడతామని హామీ ఇచ్చారు. ఎంపిడిఒ ఎం.చెన్నయ్యను సంప్రదించే ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు.

గూడెంలో అందరికీ జ్వరాలే, ఎన్ని డబ్బులు పోసిన తగ్గట్లేదు
కటుకూరి కమలమ్మ (వృద్ధురాలు)



మా ఊర్లో ఉన్న ఆర్ఎంపి డాక్టర్ దగ్గరికి వెళ్లి చూపించుకుంటున్నాం. పింఛన్ డబ్బులు కూడా సరిపోలే, వచ్చిన డబ్బంతా వాళ్ళకే సరిపోవట్లేదు. తినేందుకు కాయలు కూడా కొనుక్కోలేకపోతున్నాం. ఒళ్లంతా నొప్పులు తిమ్మిర్లతో ఈ జ్వరాన్ని తట్టుకోలేకపోతున్నాం.

ప్రభుత్వం వైద్య సిబ్బంది రావట్లేదు : కటుకూరి సుశీల



వైద్య సిబ్బంది రావట్లే... ఒక్క మందు బిళ్ళ కూడా ఇవ్వలేదు, ఆశా వర్కర్లకి జ్వరం అంట, ఊర్లో ఆసుపత్రి పెట్టారంట. కానీ మాకు పోయే ఓపిక లేదు, అది తెలియదు, ఇదివరకి ఇంటి వద్దకే. వచ్చేవాళ్లు. ఒళ్ళు నొప్పులు, చేతి వేళ్ళు కొంగర్లు పోతున్నాయి. ప్రభుత్వం మందు బిళ్ళలు ఇస్తే బాగుండు.

మా బజార్ మొత్తం మురికి, బురద, నిండిపోయింది : కె.సులోచన



కాలవల్లేవు దోమలు ఎక్కువయ్యాయి. అందుకే ఈ జ్వరాలు. వారం రోజులు కూడా తగ్గట్లేదు. ప్రభుత్వ డాక్టర్లు అంతులేరు. పట్టించుకునే వారు లేక బాధపడుతున్న. దోమలతో నిద్ర లేదు, దోమల మందు కొడితే బాగుండు, మూడు రోజులుగా జ్వరంతోనే బాధపడుతున్నా.

ఎవరూ పట్టించుకోలేదు : కంచి పోగు సురేష్



అధికా రులకు, నాయకులకు అనేకసార్లు చెప్పా. కానీ ఎవరూ పట్టించుకోలేదు. మా ఇంటి ముందు ఉన్న మురుగునీటితో దోమలు ఎక్కువయ్యాయి. సైడ్ కాలువ తీద్దామంటే, ఇంటి ముందు వాళ్లు తియ్యనీయడం లేదు, అదేమని తీయ తలిస్తే గొడవలు అవుతున్నాయి. పంచాయతీ వాళ్ళు పట్టించుకోవడం లేదు.

మురుగునీరు ప్రవహిస్తోంది
ఇలవరపు వెంకటేశ్వర్లు



పబ్లిక్ టాపులు పైపులు పగిలి మురుగునీరు ప్రవహిస్తోంది. మేము ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు, సైడ్ కాలవలు తీయకపోవడంతో మురుగునీటితో దోమలు కుట్టాయి. కాళ్లన్నీ వాసినాయి. ఒళ్లంతా నొప్పులు, ప్రభుత్వం నుండి వైద్యం లేదు. ఇకముందైనా అధికారులు పట్టించుకొని మాకు సాయం చేయాలి.

అంతరిక్ష పరిశోధనలకు సహకారం మరువలేనిది

ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారతదేశంలో అంతరిక్ష పరిశోధనలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందిస్తున్న సహకారం మరువలేనిదని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. హైడ్రోలాజీ వాటర్ రీసోర్స్ డిపార్టమెంట్ సహకారంతో రాష్ట్ర జలవనరుల శాఖ ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం–2024 వేడుకలు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు, పలు కాలేజీ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. అనంతరం అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి ప్రజలకు దైనందిన జీవితంలో ఉపయోగపడే యంత్రపరికరాలు తయారు చేసిన విద్యార్థులతో మాట్లాడారు. భారతదేశంలో అంతరిక్ష పరిశోధనలు ఇంత అభివద్దిలో సాధించటానికి శాస్త్రవేత్త విక్రమ్ సారాబాయ్, మాజీ రాష్ట్రపతి, సైంటిస్ట్ అబ్దుల్ కలాం చేసిన సేవలు మరువలేనివన్నారు. భారతదేశ అంతరిక్ష పరిశోధనలలో 2023 ఆగస్టు 23వ తేదీ ఒక చారిత్రాత్మకమైన ఘట్టం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఎం వెంకటేశ్వరరావు, హెడ్మినిస్ట్రేషన్ చీఫ్ ఇంజనీర్ కే శ్రీనివాస్, ఎ.పి.ఎస్.ఐ.డి.సి మేనేజింగ్ డైరెక్టర్ ఎం లక్ష్మీనారాయణ, జి.డబ్ల్యు అండ్ డబ్ల్యు .ఎడిపార్ట్మెంట్ డైరెక్టర్ ఎం జాన్ సత్య రాజు , ఎన్.ఆర్.ఎస్.సి. అండ్ ఇస్రో శాస్త్రవేత్త కే భరత్ కుమార్ రెడ్డి , హైదరాబాద్ సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ మన్ను జి ఉపాధ్యాయ, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ శాస్త్రవేత్త వి ఆర్ రాణి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ శాస్త్రవేత్త ఎస్.వి.విజయ్ కుమార్, వి.ఎస్.జయకేతన్, ఎపి అండ్ తెలంగాణ భౌగోళిక డైరెక్టరేట్ డైరెక్టర్ బిసి.పరీదా, టి.ఎ.ఎమ్.సి, ఎన్.పి.ఎమ్.యు, ఎన్,హెచ్.పి సభ్యులు మురళి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన యంత్రాలను చూస్తున్న ఎంపి చిన్ని

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

విఎంసి వద్ద ధర్నాలో నేతల డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్, పారిశుధ్య పార్కులు, మంచినీరు, డ్రైనేజీ తదితర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, డ్వాక్రా కార్మికులకు తక్షణమే వేతనాలు పెంచాలని, పారిశుధ్య కార్మికులకు కొబ్బరి నూనె, చెప్పులు, తదితర రక్షణ పరికరాలు అందజేయాలని, ఫిబ్రవరిలో బకాయి ఉన్న హెల్త్ అలవెన్స్ ప్రతి ఒక్కరికీ రూ.6 వేలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద జరిగిన ఈ ధర్నాలో మున్సిపల్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ ధ్యాన చంద్రకు నేతలు వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ కార్మికుల ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు సిహెచ్ బాబురావు, కార్పొరేటర్ బోయిసత్య బాబు మద్దతు పలికారు. ఈసందర్భంగా బాబురావు, సత్యబాబు, యూనియన్ జ్యోతిబాసు, టి.ప్రవీణ్ మాట్లాడారు. టిడిపి కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వానికి భిన్నంగా ఒకటో తేదీన వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఆగస్టు 19వ తేదీ వచ్చినా కార్మికులకు వేతనాలు చెల్లించలేదని నేతలు విమర్శించారు. గత ఫిబ్రవరిలో ప్రతి కార్మికుడికీ రూ.6 వేలు చెల్లించకుండా బకాయి పెట్టారని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా కార్మికులకు వేతనాలు పెంచలేదన్నారు. పారిశుధ్య కార్మికులు వినియోగించే తోపుడుబళ్లను కూడా రిపేర్లు చేయకుండా ఆ భారం కూడా కార్మికులపై వేయటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు శాంబులు, తిరుపతమ్మ, చిన్నా, కరీముల్లా, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



సమస్యను కమిషనర్‌కు వివరిస్తున్న బాబూరావు



ధర్నాలో పాల్గొన్న బాబూరావు, పలువురు నాయకులు, కార్మికులు